## క్లుప్తంగా

### నేడు విద్యుత్‌కు అంతరాయం

హన్మకొండ: వరంగల్ నగర వ్యాప్తంగా ఈనెల 12న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్, హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. వరంగల్, హనుమకొండ, కాజీపేటతో పాటు శివారు గ్రామాల్లో ఉదయం నుంచి 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సబ్ స్టేషన్ల వారీగా విడతలుగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వారు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు.
ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏరియాలో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు డీఈఈ శంకేశి మల్లికార్జున్ శుక్రవారం ఒక ప్రటనలో తెలిపారు. లైన్ల మరమ్మతుల నేపథ్యంలో రంగశాయిపేట, తెలంగాణ కాలనీ, సాయినగర్, రామాలయం ఏరియా, నాగమయ్య టెంపుల్, ఫోర్ట్ రోడ్డు పెట్రోల్‌పంపు ఏరియా, అన్నపూర్ణ కాంప్లెక్స్, సాయిబాబా టెంపుల్, పద్మశాలి స్ట్రీట్, విశ్వనాథ కాలనీ, మై మాస్టర్ స్కూల్, గిరిప్రసాద్‌నగర్ కాలనీ, గణేష్‌నగర్‌కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.
హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు జరుగుతున్నందున కేసీ క్యాంప్, నారాయణనగర్, ఎర్రగట్టు గుట్ట, కిట్స్ కళాశాల ఏరియా, హసన్‌పర్తి, రామారం, భీమారం, చింతగట్టు, కోమటిపల్లి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

### 'పింగిళి'లో విద్యార్థినులకు మెరుగైన వసతులు

హన్మకొండ అర్బన్: నగరంలోని ప్రభుత్వ పింగిళి మహిళా కళాశాలలో విద్యార్థినులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యా బోధనతో పాటు అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ, క్రీడా మైదానం, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ సౌకర్యాలతో పాటు అన్ని రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ప్రవేశాలకు ఈనెల 7నుంచి 13వ తేదీ వరకు దోస్త్ ద్వారా స్పెషల్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు జరుగనుండగా, 14న వెబ్ ఆప్షన్లు చేసుకోవాలని పేర్కొన్నారు. వెబ్ ఆప్షన్లలో పింగిళి కళాశాలకు విద్యార్థులు మొదటి ప్రాధాన్యం ఇచ్చి నాణ్యత ప్రమాణాలను అందిపుచ్చుకోవాలని కోరారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక


రాజేందర్, అధ్యక్షుడు


రాజు, ప్రధాన కార్యదర్శి

హన్మకొండ అర్బన్: కాకతీయ ఆపరేషన్ థియేటర్, అనస్థీషియా టెక్నీషియన్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజు, కోశాధికారిగా మడిపల్లి రమేష్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా బైరోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పసునూరి వినయ్‌కుమార్, మేకల అశోక్‌యాదవ్, జాయింట్ సెక్రెటరీలుగా మూల దయాసాగర్, చిలిక రాజేందర్, ఉప కోశాధికారిగా సింగారపు రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మాలోతు భిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కె.కిరణ్‌కుమార్, సయ్యద్ సులేమాన్, జి.ఉదయ్‌కిరణ్, జన్నారపు రఘు, కార్యవర్గ సభ్యులుగా జి.రఘురాం, వి.గిరిధర్ బాబు, మిట్టపల్లి రవి, ఎ.హర్షిత్‌రెడ్డి, జి.శ్యామ్‌సుందర్, కె.నరేష్‌ను ఎన్నుకున్నారు.

### ఆర్మీ జవాన్లకు సన్మానం



హసన్‌పర్తి: దేశ సరిహద్దులో విధులు నిర్వహించిన జవాన్లను ఘనంగా సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మేరా మిట్టి – మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ డివిజన్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండల కేంద్రంలో జవాన్లు వెంగళ శ్రీనివాస్, టేకుల నాగరాజును శుక్రవారం సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, బీజేపీ వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారపల్లి రాంచంద్రారెడ్డి, తాళ్ల రమేష్, దాసరి రాజు, పోతరాజు ప్రభాకర్ పాల్గొన్నారు.

### బాలల హక్కులను కాపాడాలి

కాశోజీ సెంటర్ : బాలల హక్కులను కాపాడేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సమితి ఖిలా వరంగల్ మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ కోరారు. ఖిలా వరంగల్ మండలంలోని మామునూరు క్యాంపు ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనిధి శర్మ అధ్యక్షతన మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలన అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభార్జన కోసం మానవ, బాలలను అక్రమ రవాణా చేస్తున్నారని తెలిపారు. శరీర అవయవాలను తొలగించి, భిక్షాటన, వ్యభిచారం చేయిస్తున్నారని పేర్కొన్నారు. దేశం, రాష్ట్రంలో ఇలాంటి కేసులు నమోదవుతున్నాయని వాపోయారు.

# దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి


కాశిబుగ్గలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, నాయకులు


మధ్యకోటలో యువత, విద్యార్థులతో నాయకులు

కాశిబుగ్గ: దేశాభివృద్ధిలో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పార్టీ నేతలు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ పిలుపునిచ్చారు. పీఎం నరేంద్రమోదీ పిలుపు మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కాశిబుగ్గ చౌరస్తా, లక్ష్మీపురం, ఎల్‌బీనగర్, ప్రాంతాల్లోని పాఠశాల, కళాశాల విద్యార్థులతో పంచ ప్రాణాల ప్రతిజ్ఞ పేరుతో మట్టి దీపం, మట్టితో శుక్రవారం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నాయకులు సతీష్ షా, సముద్రాల పరమేశ్వర్, మల్లాడి తిరుపతిరెడ్డి, పొట్టి శ్రీనివాస్ గుప్తా, కందిమల్ల మహేష్, బాకం హరిశంకర్, బైరి మురళీకృష్ణ, ఎరుకల రఘునారెడ్డి, కాసు శిల్ప, కనుకుంట్ల రంజిత్, పోలెపాక మార్టిన్‌లూథర్, మాదాసు రాజు, ఇనుముల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**సమరయోధులను స్మరించుకోవాలి**

ఖిలా వరంగల్: దేశం కోసం స్వాతంత్య్ర సమరయోధుల పోరాటాలు, వారి త్యాగాలను ప్రతీఒక్కరు స్మరించుకోవాలని బీజేపీ నేత, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సూచించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కేంద్రం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నా మట్టి – నా దేశం – నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మధ్యకోటలోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహణ కమిటీ కోఆర్డినేటర్ కందిమల్ల మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రదీప్‌రావు హాజరై యువత, విద్యార్థులతో మట్టి దీపంతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షుడు కొప్పుల క్రాంతి, చంద్రమోహన్, జనార్దన్, అమర్‌నాథ్, ఇనుముల అరుణ్, శ్రీను, గొర్రె కోటి, రాజు, వేల్పుల నందు, తాళ్లపెల్లి రమేష్, జమీల్ పాల్గొన్నారు.

# కుష్టు నిర్మూలనకు కృషిచేయాలి


బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్

కరీమాబాద్ : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వరంగల్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. కలెక్టరేట్‌లోని చాంబర్‌లో శుక్రవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతిఒక్కరిని పరీక్షించి, వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి తక్షణమే చికిత్స అందించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు వైద్య శాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని పరీక్షిస్తారని తెలిపారు. అనంతరం కుష్టు నిర్మూలన కార్యక్రమ బ్యానర్‌ను ఆవిష్కరించారు. నోడల్ అధికారి డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ భాగ్యలక్ష్మి, డీడబ్ల్యూఓ శారద, సీడీపీఓ విశ్వజ, శ్రీనాస్ బాబ్జి, అనుపమ, అనిల్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఉండి ఆదుకుంటా


నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేష్

వరంగల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్ కాలనీలో ముంపునకు గురైన బాధితులకు అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ స్వయంగా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన, నాయకులు ముడుసు నర్సింహ, పసులాది మల్లయ్య, తూర్పాటి సారయ్య, పత్రి సుభాష్ పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత**

హసన్‌పర్తి: రెండవ డివిజన్ వంగపహాడ్‌కు చెందిన మార్త వినోదకు సీఎంఆర్ఎఫ్ చెక్కును హనుమకొండలోని తన స్వగృహంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శుక్రవారం అందజేశారు.

# సీకేఎంలో లైబ్రేరియన్స్ డే వేడుకలు


సీకేఎంలో లైబ్రేరియన్స్ వేడుకల్లో అధ్యాపకులు

దేశాయిపేట: గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ 131వ జయంతిని పురస్కరించుకొని దేశాయిపేటలోని సీకేఎం కళాశాల లైబ్రరీ ఆధ్వర్యంలో శుక్రవారం 'లైబ్రేరియన్ డే' వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగుల నిఖితకు 'యువ రచయిత అవార్డు', సంగరబోయిన మేఘన, లిఖిత, మహేష్, దిలీప్ అనే విద్యార్థులకు 'ఉత్తమ గ్రంథాలయ వినియోగదారుల అవార్డు'ను ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ జీ.శశిధర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి, గ్రంథ పాలకులు అనిల్‌కుమార్, విశ్రాంత అధ్యాపకులు వెంకటేశ్వరరావు, జానకీ రామయ్య, నర్సింహారెడ్డి, శ్రీరాములు, మోహనరావు, కెప్టెన్ సతీష్‌కుమార్, కరుణాకర్, రాజేష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**కేయూలో నేడు లైబ్రేరియన్స్ డే**

కేయూ క్యాంపస్: ఎస్ఆర్.రంగనాథన్ 131వ జయంతి సందర్భంగా శనివారం మధ్యాహ్నం కాకతీయ యూనివర్సిటీలోని లైబ్రరీలో లైబ్రేరియన్స్ డే నిర్వహించనున్నట్లు కేయూ లైబ్రరీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (కుల్పా) ప్రధాన కార్యదర్శి కృష్ణమాచార్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

### తల్లి చెంతకు బాలుడు


బాలుడిని అప్పగిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్

కాజీపేట: చదువుకోవడం ఇష్టంలేక ఇంటి నుంచి పారిపోయి అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ బాలుడిని ట్రాఫిక్ కానిస్టేబుల్ గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ట్రాఫిక్ సీఐ కే.సుజాత కథనం ప్రకారం కాజీపేటలోని ఎఫ్‌సీఐ ఎదుట తిరుగుతున్న బాలుడిని విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ కె.శివశంకర్ గమనించి చేరదీసి వివరాలు రాబట్టారు. ఈమేరకు బాలుడి తల్లికి సమాచారం అందించి కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆమెకు అప్పగించారు.

### తిరుమలలో మేయర్ దంపతులు



వరంగల్ అర్బన్: ఏపీలోని తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని నగర మేయర్ దంపతులు గుండు సుధారాణి, ప్రభాకర్ దర్శించుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో మూడోసారి అధికారంలో రావాలని కోరుకున్నట్లు ఆమె వెల్లడించారు.

# సహోద్యోగి కుటుంబానికి '108' సాయం


చిన్నారికి బాండ్ అందజేస్తున్న శివకుమార్

హన్మకొండ అర్బన్: మహబూబాబాద్ జిల్లా గంగారంలో ఈఎంటీగా పనిచేస్తున్న పున్నెం స్వరూప భర్త కోటేశ్వరరావు నెలరోజుల క్రితం అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. కాగా, 108 ఉమ్మడి వరంగల్, తెలంగాణ ఉద్యోగులు తమ వంతు సహాయంగా సేకరించిన విరాళాలతో మృతుడి కూతురు పేరు రూ.లక్ష నగదును పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ చేశారు. ఆ బాండ్‌ను ఉమ్మడి వరంగల్ 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి శుక్రవారం అందించారు. 108 ఈఎంఈ రాము, ఉద్యోగులు పప్పుల వెంకన్న, లకావత్ బాలాజీ, చైతన్య, ఎస్కే.స్వామి, చంద్రసేన, ఫక్రుద్దీన్, భిక్షపతి, కిరణ్, వేణు, శ్రీకాంత్, రవికుమార్, ప్రశాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉపాధికి శిక్షణ తరగతులు దోహదం


విద్యార్థులతో కంపెనీ ప్రతినిధులు, అధ్యాపకులు

కేయూ క్యాంపస్: ఉపాధి కల్పన శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతాయని, వాటిని సద్వినియోగించుకోవాలని హనుమకొండలోని యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అమరవేణి సూచించారు. శుక్రవారం శిక్షణ ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడుతూ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారంపాటు కళాశాలలోని విద్యార్థులకు ఉపాధి కల్పన శిక్షణ తరగతులు నిర్వహించారని వివరించారు. విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చారని చెప్పారు. విద్యార్థులకు త్వరలోనే రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించి వివిధ కంపెనీల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారని పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ రమ, శిక్షణ శిబిరం కోఆర్డినేటర్లు కిరణ్, రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ యాకయ్య, రజనీకుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు


మాట్లాడుతున్న ఎంఈఓ రామకిషన్‌రాజు

విద్యారణ్యపురి: ఈనెల 22, 23 తేదీల్లో హనుమకొండ, కాజీపేట మండలాల్లోని పాఠశాలల విద్యార్థులకు ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ రామకిషన్‌రాజు తెలిపారు. ఈమేరకు పీడీ, పీఈటీలతో ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పలు క్రీడలు నిర్వహించాలని చర్చించి నిర్ణయించారు. ఖోఖో, కబడ్డీ పోటీలను ప్రతి పాఠశాల నుంచి నలుగురు చొప్పున, వాలీబాల్ పోటీలకు ముగ్గురు చొప్పున విద్యార్థులను పంపాలని ఆదేశించారు. అండర్ –14కు 6, 7, 8తరగతులు, అండర్ –17కు 9, 10 తరగతుల విద్యార్థులు ఆయా క్రీడాపోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. హనుమకొండ మండల విద్యార్థులకు ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో, కాజీపేట మండలాల విద్యార్థులకు కాజీపేటలోని ఫాతిమా హైస్కూల్‌లో క్రీడాపోటీలు నిర్వహించనున్నారు. ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీ రాజేందర్, కాజీపేట ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీ సదానందం పాల్గొన్నారు.

### ఎల్బీ కళాశాలలో 'పునీత్ సాగర్'


నేలకూలిన చెట్టును తొలగిస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

రామన్నపేట: వరంగల్ ములుగు రోడ్డులోని లాల్ బహదూర్ కళాశాలలో ఎన్‌సీసీ 10వ బెటాలియన్ ఆధ్వర్యంలో పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్.రావు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు కళాశాలలో కూలిపోయిన ఎత్తైన వృక్షాలు, పెద్దఎత్తున పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఎన్‌సీసీ కేడెట్లు తొలగించినట్లు వివరించారు. కెప్టెన్ డాక్టర్ ఎం.సదానందం, శశాంక్, విష్ణు, అక్షయ్, నేహాశ్రీ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్లకు డీఎండబ్ల్యూఓలుగా పోస్టింగ్‌లు

న్యూశాయంపేట: ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేస్తూ ఇటీవల తహసీల్దార్ నుంచి డిప్యూటీ కలెక్టర్‌లుగా పదోన్నతి పొందిన ఇద్దరిని జిల్లా మైనారిటీ సంక్షేమాధికారులుగా నియమించారు. వరంగల్ జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా పి.హరికృష్ణ, హనుమకొండ జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా పి.ఉమారాణిలను నియమిస్తూ మైనారిటీ సంక్షేమ శాఖ సెక్రటరీ సయ్యద్ ఉమర్ జలీల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఫారిన్ సర్వీస్‌లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల తహసీల్దార్‌గా పనిచేసిన విక్రమ్‌కుమార్‌ను వరంగల్ జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా పోస్టింగ్ ఇచ్చారు. ఆయన ఎనిమిది నెలలుగా పనిచేస్తున్నారు. కాగా పదోన్నతి పొందిన డిప్యూటీ కలెక్టర్‌లకు వారి స్థాయి తగ్గట్టు పోస్టింగ్‌లు లేకపోవడంతో రెవెన్యూశాఖాధికారులు తహసీల్దార్ ర్యాంకు అధికారి అయిన వరంగల్ డీఎండబ్ల్యూఓ విక్రమ్‌కుమార్‌ని హనుమకొండ జిల్లాకు కేటాయించి, ఐనవోలు తహసీల్దార్‌గా ఇటీవల పోస్టింగ్ ఇచ్చారు. ఆయన స్థానంలో డిప్యూటీ కలెక్టర్ పి.హరికృష్ణకు పోస్టింగ్ ఇచ్చారు.

**ఓ వైపు పోస్టింగ్.. మరోవైపు పొడిగింపు**

ఐదేళ్లుగా ఫారిన్ సర్వీస్‌లో భాగంగా పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ సీఈఓ మేన శ్రీను హనుమకొండ జిల్లా డీఎండబ్ల్యూఓగా పనిచేస్తున్నారు. మరో సంవత్సరంపాటు సర్వీస్ పొడిగిస్తూ శుక్రవారం పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేయడం కొసమెరుపుగా కనిపిస్తోంది. ఇప్పుడున్న డీఎండబ్ల్యూఓ మేన శ్రీనుని హనుమకొండలో కొనసాగిస్తారా లేదా నూతనంగా పోస్టింగ్ ఇచ్చిన డిప్యూటీ కలెక్టర్ ఉమారాణికి బాధ్యతలు అప్పగిస్తారా అనేది వేచి చూడాలి. కాగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల డీఎండబ్ల్యూఓ పోస్టింగ్‌ల కోసం సీఎం పేషీ, మంత్రుల స్థాయిలో పైరవీలు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం.

# 'వద్దిరాజు గణేష్'కు అవకాశమివ్వాలి


మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

హన్మకొండ / రామన్నపేట: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా వద్దిరాజు గణేష్‌కు అవకాశం కల్పించాలని బ్రాహ్మణ ఐక్య వేదిక కోరింది. ఈమేరకు హనుమకొండలోని క్యాంపు కార్యాలయం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును బ్రాహ్మణ ఐక్యవేదిక ప్రతినిధులు శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భద్రకాళి శేషు, గంగు ఉపేంద్రశర్మ, వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, డాక్టర్ వద్దిరాజు రాకేష్, ప్రముఖ న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వర రావు, సీనియర్ న్యాయవాది ప్రసాదరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు సత్యమోహన్, వామన్‌రావు, మణికంఠ, శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయుడు మదన్ మోహనరావు పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా

**విద్యార్థుల డిమాండ్లను నెరవేర్చాలి**

కాశిబుగ్గ: ఆయుర్వేద విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పార్టీ నాయకుడు వన్నాల వెంకటరమణ డిమాండ్ చేశారు. స్టైఫండ్ పెంచాలని ఆయుర్వేద హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థులు డిమాండ్ చేస్తూ వారం రోజులుగా నిరసన తెలుపుతున్న దీక్ష శిబిరాన్ని శుక్రవారం వారు సందర్శించి మద్దతు తెలిపారు.

**ఔట్ సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి**

వరంగల్ అర్బన్: గ్రేటర్ వరంగల్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు వరంగల్‌కు శుక్రవారం వచ్చిన పురపాలక శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ పమేలా సత్పతికి, నగర కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాకు వేర్వేరుగా వినతి పత్రాలు సమర్పించారు.

**ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్**

కరీమాబాద్: ప్రస్తుత పరిస్థితుల్లో ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని పాత్‌ఫైండర్ ఫార్మసీ కళాశాల సెక్రటరీ ఎస్.వెంకటేశ్వర్‌రావు అన్నారు. వరంగల్‌లోని పాత్‌ఫైండర్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ప్రాంగణ నియామకాల ప్రక్రియను నిర్వహించగా ఒమేగా హెల్త్‌కేర్, మెడిఅసిస్ట్, అపోలో ఫార్మసీ సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరై సుమారు 300మంది ఫార్మసీ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి వంద మందికి పైగా ఎంపిక చేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండీ.ఆసిఫ్‌హుస్సేన్ పాల్గొన్నారు.

**కేయూలో 'స్వచ్ఛ భారత్'**

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో క్యాంపస్‌లో వలంటర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాగ్దేవి కళాశాలల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

**శ్మశాన వాటికలో 'హరితహారం'**

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ సిద్ధార్థనగర్ కాలనీ శివారులోని శ్మశాన వాటికలో కార్పొరేటర్ ఎలకంటి రాములు, బీఆర్ఎస్ కార్యకర్తలు శుక్రవారం పలు మొక్కలు నాటారు.

**వరద బాధితులను ఆదుకోవాలి**

హసన్‌పర్తి: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన వరద బాధితులను ఆదుకోవాలని సీపీఎం హనుమకొండ మండల కమిటీ కోరింది. ఈమేరకు అదనపు కలెక్టర్ మహేందర్‌జీని నాయకులు శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం హనుమకొండ పశ్చిమ మండల కార్యదర్శి వీరన్ననాయక్ మాట్లాడుతూ వర్షాల కారణంగా గోపాలపురంలో నివాసముంటున్న సుమారు 1,250 కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని వివరించారు.

**డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలి**

ఖిలా వరంగల్: డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరారు. ఈమేరకు వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు.

**తహసీల్దార్‌ను కలిసిన బీజేవైఎం నాయకులు**

కాజీపేట అర్బన్: కాజీపేట నూతన తహసీల్దార్ బావ్‌సింగ్‌ను బీజేవైఎం నాయకులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ పూజారి శ్రవణ్, 45వ డివిజన్ అధ్యక్షుడు రణదేవ్, తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

**శాస్త్రోక్తంగా అనఘాష్టమి వ్రతం**

ఖిలా వరంగల్: వరంగల్ రైల్వేగేట్ ప్రాంతం శివనగర్‌లోని సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రాంగణంలో అనఘాష్టమి వ్రతాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి వెంకటేశ్వరచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహిళలు పూజలు చేశారు.

**రేపు సప్త గురుధామంలో వ్యాసరచన పోటీలు**

వరంగల్: దేశ సమగ్రత, చరిత్ర, ప్రత్యేకత, ప్రజల ఆకాంక్షలపై ఈనెల 13వ తేదీన ఉదయం 10గంటలకు ములుగురోడ్డు సమీపంలోని సప్తగురుధామంలో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపిచంద్ ఒక ప్రకటనలో తెలిపారు. విజేతకు రూ.5,116 నగదు బహుమతిని శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ తరపున ఇచ్చేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 98484 23133 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

**వర్ధన్నపేట నుంచి అవకాశం కల్పించాలి**

హన్మకొండ: వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం తనకు కల్పించాలని బీజేపీ అనుబంధ ఎస్సీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు జన్ను మధుకర్ కోరారు. మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్‌ను హనుమకొండలో శుక్రవారం కలిసి వినతి పత్రం అందించారు.

**బాల్యదశ నుంచే సేవకు అంకితమవ్వాలి**

వరంగల్ చౌరస్తా: బాల్యదశ నుంచి చిన్నారులు సేవకు అంకితం కావాలని సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ మండల పరశురాములు అన్నారు. శుక్రవారం రామన్నపేట రామలింగేశ్వర దేవస్థానం చైర్మన్ అప్పరాజు రాజు మేనల్లుడు కుల్లా మణేంద్ర జన్మదినం సందర్భంగా మణేంద్ర పొదుపు చేసుకున్న సొమ్ముతో అన్నదాన నిర్వహించడం అభినందనీయమన్నారు.

**మార్కెట్ గుమస్తాల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటయ్య మృతి**

ఖిలా వరంగల్: వరంగ్ గ్రెయిన్ మార్కెట్ గుమస్తాల సంఘం మాజీ అధ్యక్షుడు, ఖిలా వరంగల్ పడమరకోటకు చెందిన పిట్ట వెంకటయ్య అనారోగ్య సమస్యలతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఈమేరకు బాధిత కుటుంబానికి గుమాస్తా సంఘం ప్రతినిధులు పరామర్శించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

**డిగ్రీ, పీజీల్లో నూతన కోర్సులు ప్రారంభం**

హసన్‌పర్తి: కాకతీయ యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న భీమారంలోని మాతృశ్రీ డిగ్రీ, పీజీ కళాశాలలో బీఎస్సీ (అగ్రికల్చర్), బీబీఏ (హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్) కోర్సులను ప్రారంభించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ ఏడాది నుంచి అడ్మిషన్లు ప్రారంభించినట్లు వివరించారు.

**చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి**

హన్మకొండ అర్బన్: ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పింఛన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

**బహిరంగ సభకు తరలిరావాలి**

హసన్‌పర్తి: పాత పింఛన్‌ను యధావిధిగా అమలు చేయాలని టీఎస్ సీపీఎస్ఈయూ రాష్ట్ర సమన్వయ కర్త లెక్కల వీరేశం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శనివారం నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

**సభను విజయవంతం చేయాలి**

కరీమాబాద్: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్‌ను పునరుద్ధరించాలనే డిమాండ్‌తో హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో శనివారం జరగనున్న 'పాత పెన్షన్ సాధన సాకార సభ'ను విజయవంతం చేయాలని తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

**పద్మశాలీలు ఏకం కావాలి**

ఖిలా వరంగల్: రాజ్యాధికార సాధన కోసం పద్మశాలి కులస్తులు ఏకం కావాలని, ఈనెల 13న కోరుట్లలో జరగబోయే పద్మశాలీల ఆత్మగౌరవ సభకు పార్టీలకు అతీతంగా లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కుసుమ సతీష్ పిలుపునిచ్చారు. ఈమేరకు వరంగల్ శివనగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

**రాజకీయ యుద్ధభేరికి తరలిరావాలి**

కేయూ క్యాంపస్: పద్మశాలీల రాజ్యాధికార సాధన కోసం ఈనెల 13న కోరుట్లలో నిర్వహించబోయే పద్మశాలీల రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడారపు సుధాకర్ పిలుపునిచ్చారు. ఈమేరకు కేయూ మొదటి గేట్ వద్ద శుక్రవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

# కేయూలో 108 సర్వీస్ ప్రారంభం


108 వాహనాన్ని ప్రారంభిస్తున్న వీసీ రమేష్

కేయూ క్యాంపస్ / హన్మకొండ అర్బన్ : ప్రజలు, విద్యార్థుల సౌకర్యార్థం కాకతీయ యూనివర్సిటీలో అందుబాటులో ఉండే నూతన 108 అంబులెన్స్ సర్వీస్‌ను క్యాంపస్‌లో పరిపాలన భవనం వద్ద వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో 108 ఉమ్మడి వరంగల్ ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, ఈఎంఈ రాము, ఈఎంటీ సురేందర్, సురేష్, పైలట్ సాదిక్, కోటి లింగం పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9505507575
9010299096 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాజేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (కాజీపేట)